Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

ప్రచురణ : తిరుపతి | సంపుటి : 02 | సంచిక : 98 | అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు | మంగళవారం 7 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



## ఏపీకి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హెచ్‌పీవీ టీకా

**3.45 లక్షల్లో ఇప్పటికే 33.19% మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ**

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మంగళగిరి**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హె చ్ పీ వీ వ్యాక్సిన్ ను పంపించింది. గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్ క్యాన్సర్) బారి నుంచి తప్పించేందుకు 14-15 ఏళ్ల బాలికల కోసం కేంద్రం తొలివిడత కింద గత నెలలో 1,90,800 డోసుల వ్యాక్సిన్ ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 - మిగతా3లో

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

- గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం
- ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం
- "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలా చేస్తే ఏపీలో కరవే ఉండదన్నారు. చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం చేశారు. లేదంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" అంటూ అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత భూగర్భ జలాల పెంపు విధానాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఉత్తమ విధానాల గురించి - మిగతా3లో



## సీఎం దేవుడేమీ కాదు!

- మోదీ, పినరయి విజయన్ అహంకారులు'
- రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు
- కేరళ ఎన్నికల కోసం బీజేపీ, సీపీఎం మధ్య డీల్
- ప్రియాంక గాంధీ ఆరోపణ
- "ఎల్‌డీఎఫ్‌కు ఒక అదృశ్యహస్తం సహాయం చేస్తోంది
- ప్రస్తుత ప్రభుత్వం నిజమైన వామపక్షంలా పరిపాలన చేయడం లేదు.


## పుష్కలంగా ఆహార నిల్వలు

- దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు
- దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు
- నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కీలక ప్రకటన చేసిన కేంద్ర ప్రభుత్వం
- దేశంలో పుష్కలంగా ఆహార నిల్వలు ఉన్నాయన్న మోదీ సర్కార్




## మరో అడుగు

- రాష్ట్రపతి భవన్‌కు చేరిన అమరావతి చట్టబద్ధత బిల్లు
- ఇవాళ రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే అవకాశం ఉందన్న ప్రభుత్వ వర్గాలు
- పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం ఆమోదం తెలపనున్న రాష్ట్రపతి
- ఆమోదం అనంతరం చట్టరూపం దాల్చనున్న బిల్లు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. పార్లమెంట్ తీర్మానంతో చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా అమరావతికి శాశ్వతంగా దృఢత్వం వచ్చింది. సుమారు 5 గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. నేడు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందనిప్రభుత్వ - మిగతా3లో



## సోమవారంలోపే 60లక్షల క్లెయిమ్‌ల పరిష్కారం

- బంగాల్ ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు విచారణ
- అభ్యంతరాల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసిన సర్వోన్నత న్యాయస్థానం
- రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర బలగాలను ఉపసంహరించేది లేదు

## చొరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్

- "బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది
- స్వదేశీ ప్రజలను ముప్పులోకి నెట్టే ప్రయత్నం: మోదీ
- 'మహిళా రిజర్వేషన్ చట్టం వల్ల రాష్ట్రాల ప్రాతినిధ్యానికి ఎలాంటి ఢోకా ఉండదు'
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



## విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవలో భాగం కావాలి




- బంగారు పతకాలు సాధించిన అనంత జేఎన్టీయూ విద్యార్థులు
- గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేత
- తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులంతా అడుగులు వేయాలని సూచించిన గవర్నర్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

విద్యార్థులంతా యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవలో భాగం కావాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అనంతపురం జిల్లా జేఎన్టీయూ 15వ స్నాతకోత్సవ వేడుకలు ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. జేఎన్టీయూ ఉపకులపతి సుదర్శనరావు అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జేఎన్టీయూ కళాశాల అధికారులు గవర్నర్ అబ్దుల్ నజీర్?కు గౌరవ వందనంతో సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత ప్రముఖ విద్యావేత్త, కేరళకు చెందిన డాక్టర్ టేస్సి థామస్?కు గౌరవ డాక్టరేట్?ను ప్రదానం చేశారు. - మిగతా3లో



## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు

- ప్రధాని రాజీనామా చేయాలి : మమత కీలక వ్యాఖ్యలు
- కోల్‌కత్తాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిక
- బంగాల్ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదు
- మేం కఠిన చర్యలు తీసుకుంటామని ఎందుకు అనలేదు

## తుది దశకు భోగాపురం విమానాశ్రయం పనులు

- జులై లేదా ఆగస్టులో ప్రారంభం: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- విమానాశ్రయ నిర్మాణ పనులు 97% వరకు పూర్తి
- జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అల్లూరి**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా నిలిచే అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఈ సంవత్సరం జులై లేదా ఆగస్టు నెలలో ప్రారంభిస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చెప్పారు. ఆదివారం విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో పర్యటించిన ఆయన విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించారు. గతంలో పనుల్లో వేగం పెంచాలని విమానాశ్రయ నిర్మాణ సంస్థ జీఎంఆర్‌ను సీఎం చంద్రబాబు కోరిన విధంగానే ఇక్కడ పనులు - మిగతా3లో

# నిబంధనలు మీరితే జరిమానా..

## పాటిస్తే లక్కీ డిప్ బహుమతులు!



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:** పలమనేరునియోజకవర్గం పలమనేరు పట్టణ కేంద్రంలో ఎస్సై స్వర్ణతేజ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తూనే, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వారిని ప్రోత్సహిం చేలా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సరైన పత్రాలు లేకుండా, ట్రిపుల్ రైడింగ్ చేస్తు న్న వారికి, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారికి ఎస్సై జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి, నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను పోలీ సులు అభినందించారు. హెల్మెట్ ధరించిన వారిని గుర్తించి, వారి వివరాలను సేకరించారు. వీరందరికీ లక్కీడిప్ నిర్వహించి, విజేతలకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రత్యేక బహుమ తులు అందజేస్తామని ఎస్సై స్వర్ణ తేజ వెల్లడించారు. ప్రతి వాహనదారుడు తమ భద్రత కోసం హెల్మెట్ ధరించాలి. నిబంధనలు పాటించే వారికి గుర్తింపుతో పాటు బహుమతులు కూడా లభిస్తాయన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా

# పంట నష్టపరిహార చెక్కుల పంపిణీ

## 96 మందికి 6.67 లక్షలు అందజేత



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు పరిహారపు చెక్కులను పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి సోమవారం పంపిణి చేశారు. నియోజకవర్గంలోని పలమనేరు మండలానికి చెందిన 62 మందికి రూ.4,35,350, గంగవరం మండలంలో 13మందికి రూ.1.02.000, బంగారు పాళ్యం మండలంలోని 7 మందికి రూ. 38,750, బైరెడ్డిపల్లి మండలంలో 8 మందికి రూ. 66,700, వీ.కోట మండలంలోని 5మంది రైతులకు రూ.16,375, ఓ పాడిఆవు మృతికి రూ. 8 వేలతో కలిపి మొత్తం 96 మంది రైతులకు 6,67,175 రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ ఏడాదిలో సుమారు 600 రైతులకు రూ. 47 లక్షలకు పైగా పరిహారాన్ని అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ నారాయణతో పాటు పలమనేర్ అటవీ శాఖ రేంజ్ పరిధిలోని ఎఫ్ఎస్‌వోలు, డిఆర్వోలు, ఎఫ్‌బీవోలతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, రాంబాబు, నాగరాజు రెడ్డి, జగదీష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్,చంద్ర శేఖర్ రెడ్డి, గుణశేఖర్, హరి తదితరులు ఉన్నారు.

## అమెరికా నాసా స్పేస్ కాంటెస్ట్ లో విజేతగా శ్రీచైతన్య



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీచైతన్య విద్యార్థులు అమెరికా ఎన్.ఎస్.ఎస్ నాసా స్పేస్ సెటిల్మెంట్ ప్రతిష్టాత్మకమైన నందు తమ ప్రతిభను చాటి ఘన విజయాన్ని సాధించారు.కాన్సంట్ 2026ఈ అద్భుతమైన విజయంతో ప్రపంచ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు తమ మేధస్సును, కృషి, పట్టుదలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ మా విద్యార్థులు చేసినటువంటి ఎంపీరియా ఇన్ స్పేస్ హోటల్ ప్రాజెక్టు వరల్డ్ మెరిట్ ప్రైజ్ వరల్డ్ మెరిట్ ప్రైస్ సాధించడం మా పాఠశాలకు గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఈ పోటీలలో 31 దేశాలు పాల్గొనగా 134 విన్నింగ్ ప్రాజెక్టుల్లో 80 అవార్డులు భారత్ చేజిక్కించుకోగా అందులో 57 అవార్డులు శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులవే కావడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.ఎజిఎం సురేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీలలో తమ విద్యాసంస్థలు సాధించిన విజయాలు దేశానికి గర్వకారణంగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి,ఇన్చార్జులు శ్రీహరి, వంశీ,నాసా ఇంచార్జ్ కవిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు సోమవారం గంగాధర్ నెల్లూరు మండలం వేపంజేరి చెరువు వద్ద నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత పరిష్కార విధానాలపై రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి చెరువును మీ సొంత పని లాగా భావించి అభివృద్ధి పరుచుకోవాలని నీటిని నిల్వ చేసుకోవాలని తెలిపారు. అలాగే వేపంజేరి చెరువు ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకునే అన్ని విధాల అభివృద్ధి చేయాలని తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ.. చెరువులు ఎక్కడైనా కబ్జాలు చేసి ఉంటే వారిపై చర్యలు తీసుకొని అక్రమాల గురికాకుండా అధికారులు కాపాడాలని తెలియజేశారు. అలాగే వేపంజేరి చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్ ఆర్డీవో శ్రీనివాసులు పిడి ఇరిగేషన్ ఎస్ ఈ, మండల అధ్యక్షుడు స్వామి దాస్ టిడిపి యువనేత హరీష్ యాదవ్ పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమా నాయుడు వైస్ చైర్మన్ అరుల్ నాదన్ యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, వేపంజేరి టిడిపి యువ నేత మురుగేష్ ధనంజయ నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ కార్యదర్శి కుమార్ మాజీ సర్పంచ్ కుప్పయ్య సహకార సంఘ డైరెక్టర్ నాగరాజ్ జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు,సతీష్ బుల్లెట్ రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జి.డి.నెల్లూరు పిజిఆర్ఎస్‌లో 257 అర్జీలు

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:** స్థానిక జి.డి.నెల్లూరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లో ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధిత అర్జీలు వస్తున్నాయి. మండల స్థాయిలో పరిష్కరించగల అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై 257 వినతులు స్వీకరించారు. వీటిలో రెవెన్యూ 117, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ 50, పోలీస్ 46, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 13, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ 6, అగ్రికల్చర్ 6, పంచాయత్ రాజ్ 6, విద్యుత్ 2, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ 2, వాటర్ రిసోర్స్ 2, ఎండోమెంట్ 1, లీగల్ మెట్రాలజీ 1,రోడ్లు,బిల్డింగ్స్ 1,పబ్లిక్ హెల్త్ 1,అనిమల్ హస్బెంంద్రీ 1, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 1, గనులు మరియు భూగర్భ శాఖ 1 ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా





ఉండాలని, గడువు ముగిసేలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎక్కువ భూ సమస్యలు ఉన్నాయని, వాటిని రెండు వారాల్లో పరిష్కరిస్తామని, మరో రెండు వారాల తర్వాత ఇక్కడే పిజిఆర్ఎస్ నిర్వహిస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ.రాజేంద్రన్, డీఆర్ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సురేష్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్, ఆర్డీఓ శ్రీనివాసులు, పిడి శ్రీదేవి, తాసిల్దార్ లో శ్రీనివాసులు, లోకనాథపల్లి బాబు, గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామి దాస్, ఎస్.ఆర్.పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయుడు, వైస్ చైర్మన్ అరుల్ నాదన్ యాదవ, సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, టిడిపి యువ నేత హరీష్ యాదవ్, ఎస్.ఆర్.పురం మండల సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి తరుగు పూర్ణిమ బాబు, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మాజీ సర్పంచ్ కుప్పయ్య, బుల్లెట్ రాజా, సతీష్, వివిధ శాఖల

## కడప రేణిగుంట జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

### ఇద్దరు అక్కడికక్కడే మృతి




**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 06:**
కడప – రేణిగుంట ప్రధాన రహదారి మామండూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. కోడూరు వైపు నుంచి వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమా దంలో తీవ్ర గాయాలు పొందిన ఇద్దరు వ్యక్తులు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన ఇద్దరు వ్యక్తులు శెట్టిగుంట గ్రామానికి చెందిన ముని రాజా,వంశీలుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదంతో హైవేపై కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను సక్రమంగా నియంత్రించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## వీకోటలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్06:**
వి.కోట పట్టణంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మన ఊరు– మన జెండా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని లాంగ్ బజార్ ఎగువ చెక్పోస్ట్ కూడలి నందు బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ జెండాను ప్రతి పంచాయతీలోనూ ఎగరవేయడం కాదని, పార్టీ ప్రతి జెండాకు ఒక క్యూఆర్ కోడ్ ను పెట్టడం జరుగుతుందని, అందులో పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు యొక్క పూర్తి సమాచారం ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి లబ్ధి పొందే వారి యొక్క వివరాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుంది అన్నారు. పేదలకు పక్కా గృహాల నుండి రక్షిత మంచినీటి పథకాలు, నాగరికతకు నిలువెత్తు నిదర్శనంగా నిలబడే జాతీయ రహదారులు, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకుగాను ప్రతి రైతుకు తమ ఖాతాల్లోనికి నేరుగా రైతు భరోసా నిధులను విడుదల చేస్తుందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే సంక్షేమమే ధ్యేయంగా దేశాన్ని అభివృద్ధి పథంలో బిజెపి నడుపుతుంది అనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్, కవిత రాజు, శోభ అమర్నాథ్, బివిన్ రామచంద్ర, సుబ్రహ్మణ్యం శెట్టి, మంజునాథ్, ప్రభాకర్, రమేష్, శ్రీహరి, సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు నేతలు, బిజెపి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కోటపోలూరులో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం





**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో కోటపోలురు గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. భయం తొమ్మిది గంటలకు జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ట్రెజరర్ 60 కిషోర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజర య్యారు. ఆయన ఆధ్వర్యంలో మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జండా స్థూపా న్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 47 వ సంవత్సరంలోనికి అడుగు పెట్టిందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి దేశవ్యాప్తంగా ప్రతి భారతీయుడు జీవితంలో మార్పు తీసుకురావడమే పార్టీ లక్ష్యం అని అన్నారు. అభివృద్ధి పారదర్శకత సుస్థిరతకు కట్టుబడి పని చేస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం సూళ్లూరుపేట పట్టణంలో బిజెపి అధ్యక్షుడు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి హోలీ క్రాస్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఈ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. కోటపోలూరు గ్రామంలో పార్టీ నూతనంగా ఏర్పాటు చేసిన జండా స్థూపాన్ని నాయకులు కార్యకర్తలు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండేపాటి గంగా ప్రసాద్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఐడి.జఎన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదినని పురస్కరించుకుని సీనియర్ జర్నలిస్ట్ ఐడిజెఎన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు జర్నలిస్టు నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అనంతరం ఆయనకు ఆయురారోగ్యాలు విజయాలు కలగాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐడి జేఎన్ సభ్యులు, చిత్తూరు ఎక్స్ప్రెస్ జర్నలిస్ట్ వల్లం శంకరయ్య, కిషోర్, ప్రసాద్, రెబల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలలో

## పలు సేవా కార్యక్రమాలతో సందడి చేసిన సూళ్లూరుపేట



**సులూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
సూళ్లూరుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన ఘనత ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ దక్కింది. కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని యువతకు సేవాస్ఫూర్తి అవసరాన్ని వివరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఫ్యాన్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు వారి విద్యా పరిస్థితులు సౌకర్యాలపై సమాచారం సేకరించారు. అదనంతరం సాయి నగర్ లో మహిళలకు చీరల పంపిణీ చేసి సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వ నిబద్ధతను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొండేపాటి గంగా ప్రసాద్ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై యుద్ధానికి "దండి మార్చ్ 2.0"

### డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా విద్యార్థులతో సమరశంఖం

### తిరుపతి జిల్లాలో భారీ అవగాహన సదస్సులు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ దృఢ సంకల్పంలో భాగంగా తిరుపతి జిల్లా పోలీస్ యంత్రాంగం ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించింది. 'దండి మార్చ్ 2.0 డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా సుమారు 1,10,000 మంది విద్యార్థిని విద్యార్థులతో భారీ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సూళ్ళూరుపేట సర్కిల్ పరిధి లోని 31పాఠశాలలు, కళాశాలల నుండి సుమారు 7,000 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సదస్సులో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో సూళ్ళూరు పేట సీఐ మురళీకృష్ణ మరియు సూళ్ళూరుపేట ఎస్సై అజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సూళ్ళూరుపేట సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# అనారోగ్యంతో మహిళ మృతి

### - కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
వెదురుకుప్ప మండలం వెదురుకుప్పం పంచాయితీ సిఆర్ కండ్రిగ హరిజనవాడకు చెందిన ఎం.వల్లెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి నివాళులర్పించారు. అనంతరం మరకాలకుప్పం వద్ద వల్లెమ్మ కుటుంబ సభ్యు లను ఓదార్చి, దహనక్రియల ఖర్చుల కోసం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జయరామ్ రాయల్, బూత్ కమిటీ కన్వీనర్ పేట పరమేశ్వర్ రెడ్డి, యువ నాయకుడు పేట జ్ఞానేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, గాంధీ, విక్కీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మరో అడుగు

-మొదటిపేజీ తరువాయి

వర్గాలు పేర్కొన్నాయి.

విజయోత్సవం: అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో అమరావతి ప్రాంత ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలాగే మంత్రి లోకేశ్? అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చినరోజు సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుదామని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సంబరాల్లో భాగంగా ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అని నినదించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు. విజయోత్సవ సంబరాల్లో కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల సంబరాలు: కలల రాజధాని అమరావతికి చట్టబద్ధతపై దేశ విదేశాల్లోనూ ఆంధ్రులు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపునిచ్చే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంపై పలుదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా అమెరికాలోని కాలిఫోర్నియా బే ఏరియాలో ఉన్న డబ్లిన్, ప్లజెంటన్ నగరాల్లో ఎన్నారై తెలుగుదేశం పార్టీ నేత శ్రీకాంత్ దొడ్డపనేని ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక ఘట్టమని, ప్రతి ఆంధ్రుడికీ గర్వకారణమని పలువురు అన్నారు. ఇది తెలుగు ప్రజల



విజయమని, దేవతల రాజధాని అమరావతికి భగవంతుడి ఆశీర్వాదం ఉన్నందున దీని ఎదుగుదలను ఎవరూ ఆపలేరని తెలిపారు.

జగన్? కొత్త పాట: ఇదిలావుంటే వైఎస్సార్సీపీ అధినేత జగన్? మాత్రం కొత్త రాగం అందుకున్నారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు ప్రాంతంలో 'మావిగన్?' పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే దీనిపై కూటమి నేతలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత వస్తున్న నేపథ్యంలో మళ్లీ ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# తుది దశకు భోగాపురం విమానాశ్రయం పనులు

-మొదటిపేజీ తరువాయి

వాయువేగంతో కొనసాగుతున్నాయి. ఎల్అండ్‌టీ ద్వారా ఈ ప్రాజెక్టును జీఎంఆర్ చేపట్టిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి 31.80% మాత్రమే విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరుకు 97% పనులు పూర్తి కావడం విశేషం.

ఎర్త్ రన్‌వే పనులు 100% పూర్తి : విమానాశ్రయ నిర్మాణాన్ని చేపడుతున్న జీఎంఆర్ సంస్థ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం నిర్మాణ పనులు 97% వరకు పూర్తి అయినట్లు తెలిపారు. జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎర్త్ రన్‌వే పనులు 100%తో పాటు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ పనులు కూడా 95% వరకు పూర్తయ్యాయని వెల్లడించారు. విమానాశ్రయానికి అనుసంధానంగా ఉన్న రహదారుల అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా మరో ఆరు విమానాశ్రయాల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి ఏడు ప్రాధాన్య రహదారుల అభివృద్ధి పనులు పురోగతిలో ఉండగా ఆనందపురం కూడలి వద్ద ఎలివేటెడ్ రోడ్ డీపీఆర్ తయారీ జరుగుతోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు.

ఎర్రబస్సు రాని ప్రాంతానికి ఎయిర్‌పోర్టు ఎందుకని మాజీ సీఎం జగన్ విమానాశ్రయంపై చెప్పింది ఒకటి, చేసింది మరొకటిగా ఉందని బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. ఎర్రబస్సు కూడా రాని ప్రాంతానికి ఎయిర్ బస్సు సౌకర్యం ఎందుకని అప్పట్లో వైఎస్సార్?సీపీ నేతలు ప్రశ్నించారని గుర్తు



చేశారు. ఇప్పుడు అదే ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని తమ ప్రభుత్వమే ప్రారంభించిందన్నట్లు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్?తో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం : ఈ ఏడాది జనవరిలో భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాల సంసిద్ధత దిశగా అడుగులు వేస్తూ, వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్?లో సరికొత్త గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిని సూచిస్తుంది. ఏదైమైనా భోగాపురం విమానాశ్రయం పూర్తైతే ఆంధ్రప్రదేశ్?లో ఉన్న పర్యాటక సామర్థ్యాన్ని వెలికి తీస్తుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడంతో పాటు పెట్టుబడులను కూడా ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతాన్ని ప్రపంచ విమానయాన, వాణిజ్య పటంలో సుస్థిరంగా నిలుపుతుంది.

# ఆ ఐదుగురు హిట్ లిస్టే...

**గుంటూరు** : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పేశారు. తరచూ వివాదాల్లో ఇరుక్కునే ఎమ్మెల్యేలు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారని చెప్పారు. అంటే ఎమ్మెల్యేలకు స్పష్టంగా చెప్పేశారు. ఏమాత్రం వివాదాల్లో ఇరుక్కున్నా తాను టిక్కెట్ ఇచ్చేది లేదని ఆయన చెప్పకనే చెప్పారు. ఇప్పటికిప్పుడు చర్యలు ఉండకపోవచ్చు. కానీ భవిష్యత్ లో మాత్రం వారికి టిక్కెట్ ఇచ్చే విషయంలో ఈ వివాదాలన్నీ కౌంట్ అవుతాయని చంద్రబాబు ఎమ్మెల్యేలకు చెప్పకనే చెప్పేశారు. ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారు చెవికెక్కించుకోకపోవడంతో పాటు ఇంకా ఎమ్మెల్యేలు రెచ్చిపోతుండటంతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు. ఇటీవల టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. అనేక మంది అనవసర విషయాల్లో జోక్యం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా మంది ఎమ్మెల్యేలు గీత దాటినట్లు చంద్రబాబుకు స్పష్టంగా అర్థమయింది. వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ అయితే తీసుకున్నారు కానీ, సస్పెండ్ చేయలేదు. సస్పెండ్ చేయకపోనంత మాత్రాన చేతకాని తనం అని చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. గీత దాటితే ఖచ్చితంగా సస్పెండ్ చేస్తామని చెప్పారు. అలాగే వైఖరి కొనసాగితే సింగిల్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారని హింట్ ఇచ్చారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్దుల్ నజీర్, నరసరావు పేట ఎమ్మెల్యే అరవింద బాబు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం లుమాత్రం ట్రబుల్ లో ఉన్నట్లేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వెను వెంటనే వీరిపై చర్యలు తీసుకోకపోయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో వీరి స్థానంలో కొత్త నేతలకు అవకాశం ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయినట్లు తెలిసింది. ఎవరు తోక జాడించినా.. ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం లేదు కానీ, వచ్చే ఎన్నికల్లో మాత్రం టిక్కెట్ లభించదన్నది స్పష్టంగా చంద్రబాబు చెప్పినట్లయింది. ఇప్పటికైనా ఎమ్మెల్యేల్లో మార్పు వస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

**కాఫీ కబుర్లతో ఆకట్టుకుంటున్నలోకేష్**

కాఫీ కబుర్లు' పేరుతో టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంది. టిడిపి కేంద్ర కార్యాలయంలో గత కొన్ని రోజులుగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు, అదే విధంగా క్లస్టర్ ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి.. ప్రత్యర్థుల పై ఏ విధంగా పై చేయి సాధించాలి... అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లే విషయంపై తర్ఫీదు ఇస్తున్నారు. చంద్రబాబు సహా మంత్రి లోకేష్ తీసుకువస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లే అంశాలపై ఏ విధంగా ప్రచారం చేయాలని అంశాలను వారికి వివరిస్తున్నారు. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీని గెలుపు గుర్రం ఎక్కించడమే లక్ష్యంగా ఈ శిక్షణ జరుగుతోంది. దీనిలో భాగంగా 'కాఫీ కబుర్లు' అనే పేరుతో వినూత్న కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారు.. దీనిని ప్రధానంగా ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు, అదేవిధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్నారు. గడిచిన వారం రోజుల్లో నారా లోకేష్ రెండుసార్లు పార్టీ కార్యాలయానికి వచ్చారు. చంద్రబాబు సైతం రెండుసార్లు పార్టీ ఆఫీస్ కి వచ్చారు. ఈ సందర్భంగా 'కాఫీ కబుర్లు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు, పార్టీలో నాయకులకు -కార్యకర్తలకు మధ్య ఉన్న రిలేషన్ అడిగి తెలుసుకుంటున్నారు. ఏవిధంగా ముందుకు సాగాలి. ఉన్నత స్థాయి ప్రజల నుంచి క్షేత్రస్థాయిలో సాధారణ ప్రజల వరకు పార్టీని ఏ విధంగా ముందుకు నడిపించాలనే అంశంపై వారు చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిత్రమైన విషయం ఏమిటంటే అందరితోపాటు కూర్చుని కాఫీ తాగుతూ వారితో ముచ్చటించడం. ఎవరు ఏం చెప్పినా వినే అవకాశం ఇవ్వడం... ప్రధానంగా కార్యకర్తలను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో వ్యక్తిగత అంశాలకు కూడా ప్రాధాన్య ఇస్తున్నారు. కొంతమంది కార్యకర్తలు తమ కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా ప్రస్తావిస్తుంటే ఓపికగా వింటున్నారు. పార్టీ పరంగా అయితే వారు చెప్పింది వింటూనే మరికొన్ని సలహాలు సూచనలు ఇస్తున్నారు. మొత్తంగా 'కాఫీ కబుర్లు' కార్యక్రమం టిడిపిలో ఒక ఆసక్తికర పరిణామంగా మారింది. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి నెలకొంది. ఈ తరహా కార్యక్రమం నిర్వహించడం టిడిపికి ఇదే తొలిసారి. గతంలో బిజెపి 'చాయ్ పే చర్చా' వంటి కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు.

అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు.

వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి

"శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి

"వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు అదే సంపద సృష్టిస్తుంది" అని చంద్రబాబు అన్నారు. "నీటిబొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం. పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని పంటలకు మళ్లించాలి. రాయలసీమలోని 20 వేల చెరువులు పూర్తిగా నింపాం. భూగర్భ జలాలు పెంచాం, ఇంకా పెంచేందుకు చర్యలు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీళ్లు నిల్వ ఉంచుకుంటే చాలు, అవే సంపద సృష్టిస్తాయి."

జగన్‌కు పిచ్చి ముదిరింది : నదుల అనుసంధానంతో ఏపీకి నీటి భద్రత కల్పిస్తామన్న సీఎం సాగునీటి చెరువులు, కాలువలను పునరుద్ధరించే విషయంలో రాజీ పడొద్దని అధికారులకు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ తీరును తూర్పారబట్టిన చంద్రబాబు, జగన్‌కు పిచ్చి ముదిరిందని ఎద్దేవా చేశారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. "రాష్ట్రంపై పగబట్టారు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని అది అమరావతి" అని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీకి రూ.21 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్న చంద్రబాబు, అమరావతి, విశాఖ, తిరుపతి మెగా సిటీలుగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

## ఏపీకి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హెచ్‌పీవీ టీకా

-మొదటిపేజీ తరువాయి

డోసుల వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యాక్సిన్ ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసినందున వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో రికార్డుల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లు దాటని బాలికలు రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19%) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా--6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్--6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు చొప్పున వ్యాక్సిన్ పంపిణీ జరిగింది తక్కువగా పోలవరం జిల్లా--669, అల్లూరి సీతారామరాజు--1,063, శ్రీ సత్యసాయి--2,769, అనకాపల్లి జిల్లాలో 2,959 మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ వాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రా(1,645)ల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు. కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖ క్యాన్సర్ను నివారించడంలో హెచ్?పీవ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తోంది ఈ హెచ్పీవీ టీకా సురక్షితమైనది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలిపి రాష్ట్రానికి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు..కేంద్రానుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వాక్సిన్ లో 500 డోసులను యానాంకు పంపించారు.

## విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవలో భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం బంగారు పతకాలు సాధించిన 31 మంది విద్యార్థులకు బంగారు పతకాలను గవర్నర్ చేతుల మీదుగా పట్టాలతో పాటుగా అందించారు. ఈ స్నాతకోత్సవంలో 75 మందికి పీహెచ్?డీ పట్టాలను ప్రదానం చేశారు. మొత్తం 130 కళాశాలకు పైగా 40,782 మందికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. అదే విధంగా వారి తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ అవకాశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఆయన అన్నారు. నేటి విద్యార్థులంతా ఇవాళ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన టేస్సీ థామస్?ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అందుకు అనుగుణంగా ఇంజినీరింగ్ ఔత్సాహికులు తమలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని ఉద్యోగ అవకాశాలను ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరే పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా వృద్ధి చెంది మన దేశానికి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. విద్యలో మీరు (విద్యార్థులు) చూపించిన ప్రతిభకు ఈ స్నాతకోత్సవం వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే విధంగా ఉపాధ్యాయులు, మిత్రులు, తల్లిదండ్రుల ద్వారా వారి వద్దనున్న విద్యను నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని గవర్నర్ వివరించారు. విద్యార్థులకు తమ చదువులకు కావాల్సిన ప్రోత్సాహం ఉపాధ్యాయులు, తమ తల్లిదండ్రులు, మిత్రుల ద్వారా లభించినప్పుడే వారు రెట్టింపు విశ్వాసంతో వారి లక్ష్యసాధనకు కృషి చేస్తారని ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విద్యార్థి విజయంలో వీరు పోషించే పాత్ర మరవలేనిదిగా ఆయన భావించారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్?ను ప్రదానం చేసిన గవర్నర్, విద్యార్థులందరికీ అభినందనలను తెలియజేశారు.

## ఎస్సీ/ఎస్టీ కాలనీలలో, స్మశాన వాటికలలో,
# మౌలిక వసతులు కల్పించండి




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
అన్నమయ్యజిల్లా పీలేరు మండలం లోని ఎస్సీ /ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికలలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీల పాలకవర్గం,అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని పీలేరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి సురేష్‌కు పీలేరు మాల మహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ.. పీలేరు గ్రామపంచాయతి ఎస్సీఎస్సీ కాలనీ నందు అనేక సమస్యలు ఉన్నాయని వాటిపైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పోరాటాలకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన
## విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ప్రెస్,ఏప్రిల్ 6**
రోడ్డు భద్రత మనందరి సామాజిక బాధ్యత అని పలమనేర్ నియోజకవర్గ శాసన సభ్యుడు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని మదర్ తెరిసా విద్యాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. హెల్మెట్ వినియోగం ప్రాణ రక్షణకు ఎంతో ముఖ్యమని, కేవలం పంపిణీ చేయడం కాకుండా వాటి వినియోగంపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. నాణ్యమైన గుర్తింపు ఉన్న హెల్మెట్లను మాత్రమే ఉపయోగించాలని, నాసిరకం హెల్మెట్లు ప్రమాద సమయంలో రక్షణ ఇవ్వవని హెచ్చరించారు. రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, లైసెన్స్ లేని వారికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అందించేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. యువత వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం ఏర్పడుతుందని, ఒక చిన్న పొరపాటు పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల పరిశీలకుడు మధుసూదన్, వలయ ఇన్స్పెక్టర్ రాంభూపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రసాద్ నాయుడు, భరత్, జయసింహ, రహీంభాషా, శ్రీనివాసులు, సురేష్, బాలాజీ, రవి తదితరులు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## కొలం మాసన పల్లెలో పూజా కార్యక్రమంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**





పలమనేరు మండలం కొలమాసనపల్లె గ్రామంలో వెలసియుండు శ్రీలక్ష్మి చెల్వరాయ స్వామి ఆలయ పుష్ప పల్లకి కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు మరియు అర్చకులు ఆయనను ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, జగదీష్ నాయుడు, వెంకట మునిరెడ్డి, పెద్దబ్బ తదితరులు పాల్గొన్నారు.

# 65వ ఉరుసు చేతి పత్రిక ఆవిష్కరించిన పీఠాధిపతి
## ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**



రేణిగుంట మిరియాల బాబా గౌసియా ఆశ్రమంలో రాబోవు 65వ వార్షిక ఉరుసు ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమ పీఠాధిపతి, ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ఫాతెహా నిర్వహించి, చేతి కర పత్రికను ఆశ్రమ ట్రస్టీలతో కలిసి ఆవిష్కరించి తొలి పత్రికను ఉత్తమ బ్రాహ్మణులైన గుడి పూజారి కి అందచేశారు. చేతి కర పత్రిక ముద్రించిన ఉరుసు ఉత్సవ వివరాలను ఆశ్రమ ట్రస్టీలు తెలుపుతూ 08-05-26 వ తేది గంధ మహోత్సవం, 09-05-26 వ తేది రాత్రి 8గంటల నుండి మత సామరస్యం పై చిన్న పిల్లల కార్యక్రమం అనంతరం 10గంటల నుండి ఖవ్వాలి ప్రోగ్రాం, 10-05-23 వ తేది పేదలకు అన్నదాన కార్యక్రమం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రెహమాన్ షరీఫ్, రేణిగుంట మండల అధ్యక్షులు రైటర్ మహబూబ్ బాషా, జాఫర్ ఫ్యాన్సీ షాప్, నందా శెట్టి, బాలాజీ మిరియాల బాబా శిష్య బృందం, ఆశ్రమ సేవకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో దండి మార్చ్ 2.0 సైకిల్ యాత్రకు రేణిగుంట పోలీసుల ఘన స్వాగతం

### మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరం - డీఎస్పీ శ్రీనివాసరావు
### యువతే మార్పుకు మార్గదర్శకులు - సీఐ జయచంద్ర.





రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:
వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ప్రపంచంలోనే అతిపెద్ద మాదక ద్రవ్యాల నిర్మూలన ఉద్యమం “దండి మార్చ్ 2.0” సైకిల్ యాత్ర రేణి గుంట మీదుగా కొనసాగింది. ఉమ్మడి 13జిల్లాలు, 100 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ రేణిగుంట పోలీసులుయాత్రి కులకు ఘన స్వాగతం పలికారు.డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు మద్దతుగా తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు సుమారు1000 కిలోమీటర్ల మేర నిర్వహిస్తున్న ఈ సైకిల్ యాత్రలో పాల్గొన్న యాత్రికులు తిరుచానూరు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకోగా, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర, ఎస్సైలు నాగరాజు, సుధాకర్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం యాత్రికులతో కలిసి కొంత దూరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన కార్యక్ర మాల ద్వారా మాత్రమే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సీఐ జయచంద్ర మాట్లాడుతూ, యువతే సమాజ మార్పుకు మార్గదర్శకులని, వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు కొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత, సామాజిక సంస్థలు చురుకుగా ముందుకు వచ్చి మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కొనసాగుతోంది. “డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ ముద్దు బ్రో”, “డ్రగ్స్‌కు నో చెప్పండి – జీవితానికి యెస్ చెప్పండి” వంటి నినాదాలతో యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్ర మంలో పోలీసు అధికారులు, విద్యార్థులు,యువత, సామాజిక కార్యకర్తలు పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పై
### అనుచిత వ్యాఖ్యలు ఖండన కోట వినుత దంపతులకు టీడీపీ నేతల గట్టి హెచ్చరిక





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై జనసేన పార్టీకి చెందిన మాజీ బహిష్కృత నేత కోట వినుత, కోట చంద్రబాబు నాయుడు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. పోలీసు వ్యవస్థను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుకూలంగా గుండాల్లా వ్యవహరిస్తున్నారు. అని కోట వినుత చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా పార్టీ నుంచి బహిష్కరించిన కోట వినుత పార్టీకి సంబంధం లేని వ్యక్తి అని పేర్కొన్నారు. అలాంటి నిష్పక్షపాత నాయకుడైన సుధీర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం అసభ్యకరంగా మాట్లాడడం అనేది పూర్తిగా అనైతికమని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట వినుత,ఆమె భర్త కోట చంద్రబాబు నాయుడుకి గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, ఇకముందు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురించి అసత్య ప్రచారాలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే అదే స్థాయిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు.అలాగే ఈ ఘటన పై శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కోట వినుత, కోట చంద్రబాబు నాయుడుపై ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించి, సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేసి విచారణ జరిపి, ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలకు చెక్ పెట్టాలని టీడీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, కాసరం రమేష్, నాగమల్లి దుర్గాప్రసాద్, జి.గోపీనాథ్, షకీర్ అలీ,కె.సుధాకర్ రెడ్డి, అలాగే మహిళా నాయకులు అనిత, సుమతమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన ఊరు మన జెండా కార్యక్రమం



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీరాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ సూచనలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి పార్టీ ఇంచార్జ్ కోలా ఆనంద్ నాయకత్వంలో వాడవాడలా పార్టీ జెండాను ఎగురవేయడం జరిగినది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పార్టీ ఇంచార్జ్ కోలా ఆనంద్ సూచనలతో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహం చూపిస్తూ మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయడం జరిగింది. మొదటగా రామసేతు వంతెన సమీపంలో పట్టణ అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలోపార్టీ జెండాను ఎగురవేయడం జరిగినది. ఎన్టీఆర్ నగర్ సర్కిల్ వద్ద బూత్ కమిటీ అధ్యక్షులు పునీత్ , పసుపులేటి నాగశేషు ఆధ్వర్యంలో, త్రిశూలం గుడి వద్ద బూత్ కమిటీ అధ్యక్షులు శంభు బాల ఆధ్వర్యంలో, తొట్టంబేడు మండల కార్యాలయం సమీపంలో మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. పార్టీ 1980 నుంచి అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచాన్ని శాసించే విధంగా పార్టీ అభివృద్ధి చెందిందని తెలుపుతూ... నిరంతరం కృషిచేస్తున్న కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, కొండేటి గోపాల్,మండల అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి, వేడం కృష్ణయ్య,మున్నా,ప్రదీప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పెనుమూరులో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పెనుమూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షురాలు గుత్తా ఉషారాణి ఆధ్వర్యంలో పలు చోట్ల పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పరంధామయ్య, గిరిబాబు, ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మాజీ అధ్యక్షుడు గుత్తా వాసుదేవ నాయుడు, నాయకులు శివప్రసాద్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, రవిరెడ్డి, లత పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## కుప్పం అర్బన్ పోలీస్ ప్రత్యేక డ్రైవ్
## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భారీ జరిమానాలు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 06:**
కుప్పం డీఎస్పీ ఆదేశాల మేరకు, పరిధిలో సీఐ శంకరయ్య పర్యవేక్షణలో ఎస్ఐ ఈ. బాబు మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 5 మంది వాహనదారులను గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం వాహనదారులను న్యాయస్థానం ముందు హాజరు పరచగా, ప్రతి ఒక్కరికీ రూ.10,000 చొప్పున మొత్తం రూ.50,000 జరిమానాలు విధించబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపడం ఒక తీవ్రమైన నేరమని హెచ్చరించారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 06:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు కుప్పం పట్టణంలో ఘనంగానిర్వహించబడ్డాయి. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ధర్మకర్త మండలి సభ్యుల సహకారం లభించింది. ఈ సందర్భంగా ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. భక్తులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పవన్, మహేష్, హరీష్, బాలాజీ, కిషోర్, పవన్ కుమార్, హంసగిరి, పాండు, మంజునాథ్, సురేష్, చంద్ర, దేవా, వెంకటేష్, విజయ్, నవనీత, హేమ, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన




**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం సంగనపల్లి గ్రామంలో సోమవారం రాత్రి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. కుప్పం రూరల్ వలయ అధికారి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు అందించారు. ఆన్లైన్ బెట్టింగ్, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు నిషేధితమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. పోక్సో చట్టం పై అవగాహన కల్పిస్తూ చిన్నపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై కూడా పలు సూచనలు చేశారు. గ్రామస్తులు చట్టాలను గౌరవించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓ.ఎన్ కొత్తూరు గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ



**గుడుపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**
బీజేపీ 46 వసంతాలు పూర్తి చేసుకుని 47వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు **“మా ఊరు – మన జెండా”** కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడుపల్లి మండలం ఓ.ఎన్ కొత్తూరు గ్రామంలో నూతనంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. గుడుపల్లి మండల బిజెపి అధ్యక్షులు రామచంద్ర ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయకుమార్, కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఆంజనేయ, మండల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు నూతన కండువాలను పంపిణీ చేయడంతో పాటు నేతి మిఠాయిలు, చాక్లెట్లు పంచుకొని పార్టీ లక్ష్యాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాజీ ఎంపిటిసి వెంకటప్ప, రవీంద్ర నాయుడు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు శివకుమార్, పవన్ కుమార్, వెంకటస్వామి, సోమశేఖర్, జమున, మునియప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది. “భారత్ మాతాకీ జై” నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

చదవండి.. చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143